కథ

# ధీర

- కంఠంనేని స్వప్న

చీకటి. నల్లగా దుప్పటిలా పరుచుకున్న చీకటి.
కళ్ళు చిట్లించి చూసినా ఏమీ కనిపించడం లేదు.
వెనక నుంచి ఏదో అలికిడి.
సడన్‌గా ఎవరో గొంతు పట్టుకున్నారు.
గట్టిగా పెనుగులాడదామనుకుంది. కానీ చేతులు, కాళ్ళు కదలటం లేదు. పక్షవాతం వచ్చినట్లుగా శరీరం స్వాధీనంలో లేదు.
అరవటానికి నోరు పెగలటం లేదు.
అయిపోయింది. అనుకున్నవి ఏవీ సాధించకుండానే జీవితం అంతం అయిపోతోంది.
అలా అనుకోగానే ఆమె నుంచి హృదయ విదారకంగా వెలువడిందొక కేక.

''కరాటే, తైక్వాండో ప్రస్తుతం బాగా ప్రచారంలో ఉన్న మార్షల్ ఆర్ట్స్. కరాటే జపాన్‌లోని ఒకినావా ప్రాంతంలో ప్రారంభం అయితే, తైక్వాండో సౌత్‌కొరియా నుంచి మొదలై ప్రపంచమంతా విస్తరించింది. కరాటే అంటే ఖాళీచేతుల్ని ఆయుధాలుగా చేసుకుని పోరాడటం. ఇందులో 60% చేతులని, ఉపయోగించి చేసే పంచెస్, చాప్స్ మొదలయినవి ఉంటే 40% మాత్రమే కిక్స్ ఉంటాయి. అయితే తైక్వాండోలో దీనికి విరుద్ధంగా 60% కిక్స్‌ని, 40% పంచెస్‌ని వాడతాము.

ఒలింపిక్స్‌లో చేర్చబడ్డ మొట్టమొదటి మార్షల్ ఆర్ట్ తైక్వాండో. మైండ్ యూ! కరాటే ఇప్పటికీ ఒలింపిక్స్‌లో గుర్తించబడలేదు. తైక్వాండో కేవలం మార్షల్‌ఆర్ట్ మాత్రమే కాదు. తైక్వాండో ఒక ఆర్ట్. ఒక సైన్స్. ఒక ఫిలాసఫీ. ఒక ఎంటర్‌టైన్‌మెంట్. యుద్ధ ప్రక్రియ. మిమ్మల్ని మీరు



డిఫెండ్ చేసుకోగలిగే సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్. ఒక్క మాటలో చెప్పాలంటే 'ఇట్స్ ఎ వే ఆఫ్ లైఫ్!''.

మెత్తగా వినబడుతోంది జయంత్ సర్ గొంతు.

గ్రౌండ్‌లో పదిహేను మంది దాకా ప్రాక్టీస్ చేస్తున్నారు.

ఒకచోట గాలిలోకి ఎగురుతూ ఫ్లయింగ్ కిక్స్‌ని ప్రాక్టీస్ చేస్తున్నారు. మరోచోట ఇద్దరిద్దరు పార్ట్‌నర్స్‌గా చేరి స్పారింగ్ టెక్నిక్స్ ప్రాక్టీస్ చేస్తున్నారు.

''కమాన్ వీణా! సిటప్స్ మధ్యలో ఆపేశావేం?'' మాట్లాడుతూనే మధ్యలో ఎవరేం చేస్తున్నారో గమనిస్తుంటాడాయన.

ఇంతలో ప్రాక్టీస్ చేస్తున్న మీనా బిళ్ళ బీటుగా నేల మీద పడింది.

''నడక వచ్చిన వాళ్ళకు పరుగు నేర్పించొచ్చు. పరుగువచ్చిన వాళ్ళకు ఎగరటం నేర్పొచ్చు. అసలు ఏదీరాని వాళ్ళతో ఇదే ప్రాబ్లమ్!'' తల పట్టుకున్నాడు మాస్టర్.

''మీనా! ఒకసారి పడ్డావంటే నీకే కిక్ వచ్చేసినట్లే. ట్రై ఇట్ ఎగయిన్!'' మోటివేట్ చేయటంలో ఆయనకి ఆయనే సాటి.

''అది నీ బాడీనే కదయ్యా! నీ బాడీని నువ్వు లేపటానికి పెద్దబిల్డింగ్‌ని లేపినట్లు చేస్తున్నావు?'' మెత్తగా శ్యామ్‌కి చురకలు పెడుతున్నాడు.

''మీ కట్లాగే ఉంటది సర్! మీరు గాల్లో ఎగరమన్నా ఎగురుతారు. ఈ ఎక్సర్‌సైజ్ ఎంత కష్టమో తెలుసా?'' గుడ్లలో నీళ్ళు కుక్కుకున్నాడు శ్యామ్.

***

హడావుడిగా వంట చేస్తోంది సంధ్య.

ఇంతలో హాల్లో నుంచి భళ్ళుమన్న శబ్దం.

గుండె గుభేలుమంది.

హాల్లోకి పరుగెత్తింది.

ఫ్లవర్‌వాజ్‌ని టేబుల్ కేసి కొట్టినట్లున్నాడు మోహన్.

గాజు టేబుల్ ముక్కలయింది.

''ఈ నెల నీ శాలరీ ఎందుకు తగ్గింది?'' కోపంగా ప్రశ్నించాడు.

''మా ఫ్రెండ్‌కి అవసరమయితే ఇచ్చాను'' నోట్లో మాట నోట్లో ఉండగానే ఆమె చెంప ఛెళ్ళుమంది.

గభాల్న మెలకువొచ్చింది సంధ్యకి. గత జీవితపు దృశ్యాలు కలలోకి వస్తూ తరచుగా కల్లోలానికి గురి చేస్తుంటాయి.

గుండె దడ ఇంకా తగ్గలేదు.

''భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది!

మనిషి తన చుట్టూ తాను తిరుగుతూ డబ్బు చుట్టూ తిరుగుతాడు!!'' ఎక్కడో చదివిన సూక్తి గుర్తొచ్చి తనలో తను నవ్వుకుంది.

***

''ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారు. ఆడవాళ్ళు పూజలడగట్లేదు. తమను తాముగా బ్రతకనిమ్మంటున్నారు. అయినా మిమ్మల్ని బ్రతకనిమ్మని మీరు ఇంకొకరికి అడగటం దేనికి? మీ జీవితాన్ని మీ చేతుల్లోకి మీరే తీసుకోవాలి. పోరాడండి. గెలవండి'' చెప్తున్నారు మాస్టర్.

''ఇది ఫెమినిజం కాదు. ఖచ్చితంగా హ్యూమనిజమ్!'' ఆలోచిస్తోంది సంధ్య.

తైక్వాండో ప్రాక్టీస్ చేస్తున్న వాళ్ళలో ఏదో కాన్ఫిడెన్స్, రేపటి పట్ల నమ్మకం కనపడు తున్నాయి. ''సర్!'' గాభరాగా పిలిచింది సుధ.

''ఏమ్మా?''

''ఇందాక లెగ్ రైజింగ్ చేయమన్నారు కదా! పైకెత్తిన కాలు దించరావటం లేదు. పట్టేసినట్లుంది''. ఒంటి కాలు మీద నిలబడి ఉంది సుధ.

టెన్షన్‌కి చెమటతో ఆమె మొహం తడిచిపోయి ఉంది.

నవ్వొచ్చింది మాస్టర్‌కి.

''లైఫ్‌లో ఎప్పుడన్నా ఎక్సర్‌సైజ్ చేస్తే ఇంత కష్టం ఉండదుగా. ఏళ్ళ తరబడి ఒంట్లో పేరుకుపోయిన ఫాట్‌తో బాడీ ఎక్కడికక్కడ జామ్ అయిపోయింది. మీ ఆడ పిల్లలింతే! ఫెయిర్ అండ్ లవ్లీ అయిపోతే పదిమైళ్ళు నడిచి వెళ్ళన్నా తెచ్చుకుంటారు. కానీ, రోజులో ఒక ఫైవ్‌మినిట్స్ ఎక్సర్‌సైజ్ చేయటానికి మాత్రం మీకు బద్ధకం!'' సుధ కాలుని కిందకి దింపటానికి హెల్ప్ చేస్తూ అన్నాడాయన.

***

పరుగెడుతోంది సంధ్య....

శ్రీశ్రీ ఆడపిల్ల అయి ఉంటే మహాప్రస్థానం ఇలా ఉండేదేమో అనుకుంది సంధ్య.

***

''ప్రతి అటాచ్‌మెంట్ నుంచి మిమ్మల్ని మీరు డిటాచ్ చేసుకోండి. ప్రపంచంలో హమేషా మీరు ఒంటరి వాళ్ళే. దటీజ్ ద ట్రూత్ ఆఫ్ లైఫ్! మీకు ఏదయినా సమస్య రాగానే మీ అన్నయ్యో, నాన్నో వచ్చి పరిష్కరించాలనుకోకండి. ఎందుకు రావాలసలు? వాళ్ళు మీ బాడీ గార్డ్స్ కాదు. ఎవరి లైఫ్ వాళ్ళకుంటుంది.



## కత్రినాకు పెళ్ళయిందా?

అయ్యిందంటున్నారు, కాలేదంటున్నారు. అసలు విషయం ఏమిటంటే....కత్రినా కైఫ్, బీజేపీ నాయకుడు రమేష్ మండోలా ఇద్దరూ పెళ్ళి చేసుకున్నారన్న పుకార్లు ఇటీవల భగ్గుమన్నాయి. వీరిద్దరి పెళ్ళిని ధృవీకరిస్తూ జారీ చేసిన పెళ్ళి సర్టిఫికెట్ కూడా విడుదల చేశారు. దీంతో వీరిద్దరికీ పెళ్ళి అయిపోయిందనే చాలా మంది భావించారు. అయితే ఇదంతా పచ్చి అబద్ధమనీ, కావాలనే ఈ సర్టిఫికెట్లు సృష్టించారని కత్రినా మండిపడుతోంది. ఈ విషయంలో తాను లీగల్‌గా వెళుతున్నానని కూడా స్పష్టం చేసింది. దొంగ చాటుగా చేసుకోవలసిన అవసరం తనకు లేదనీ, శిల్పాశెట్టిలాగా ఘనంగా వివాహం చేసుకుంటానని మరీ చెబుతోంది.

కిందంతా రాళ్ళు, రప్పలు...

చెప్పులు తెగిపోయి ముళ్ళు గుచ్చుకుంటున్నాయి.

కాళ్ళు రక్తమోడుతున్నాయి.

శక్తి నశించిపోతోంది.

సడన్‌గా ఎదురుగా పెద్ద గోడ....

కెవ్వుమని లేచి కూర్చుంది.

ఈ కలలు వదలటం లేదు. గత జీవితపు వేదనల చిహ్నాలు. వెంటాడి, వేటాడుతున్న దుఃఖ కెరటాలు.

''ఏ స్త్రీ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం...!

స్త్రీ జాతి చరిత్ర సమస్తం పురుష పీడన పరాయణత్వం...!!!''

మిమ్మల్ని మీరే ప్రొటెక్ట్ చేసుకోగలగాలి. విషసర్పాలు పొంచి ఉంటాయి. ఎక్కడి నుంచయినా కాటు వేయగలవు. ఆ టైమ్‌లో ఎవరో ఒకళ్ళు వచ్చి రక్షించటానికి ఇదేమీ సినిమా కాదు...'' చెప్తున్నాడు మాస్టర్.

ప్రాక్టీస్ మధ్యలో తరచుగా జీవన సూత్రాలను, సమాజ సత్యాలను బోధిస్తుంటాడాయన.

''అందరినీ మనుషులుగా, ధైర్యవంతులుగా తీర్చిదిద్దాలని ఈయనకి ఎంత తపన!'' తనలో తను అనుకుంది సంధ్య.

''ఆడవాళ్ళ మీద ఎన్ని అరాచకాలు జరుగుతున్నాయి. ఇవన్నీ ఆగాలంటే ఏమి చేయాలి? గాళ్స్... ఎనీ ఐడియా?'' ప్రశ్నించాడు మాస్టర్.

రొప్పుతూ చేయెత్తింది మీనా. ఇందాకటి ఎక్స

ర్సైజ్ తాలూకు అలసట ఇంకా తీరలేదు ఆమెలో.

"సర్! ఒకటే సొల్యూషన్. ప్రపంచాన్ని రెండు భాగాలుగా డివైడ్‌చేసి మధ్యలో ఒక పెద్ద గోడ కట్టెయ్యాలి. ఒక వైపంతా ఆడవాళ్ళనీ, మరో వైపంతా మగవాళ్ళనీ ఉంచెయ్యాలి".

"దటీజ్ ఎస్కేపిజమ్!" నవ్వారు మాస్టర్.

"ఎనీ వన్ ఎల్స్?" ప్రశ్నించారు.

"సర్! నా దగ్గర ఒక ఐడియా ఉంది. మార్షల్ ఆర్ట్స్‌లో రిజర్వేషన్స్ అమలు చేయాలి. ఆడవాళ్ళందరికీ మార్షల్ ఆర్ట్స్ బలవంతంగానయినా సరే నేర్పించాలి. ఒక హండ్రెడ్ ఇయర్స్ వరకూ మగవాళ్ళెవరూ యుద్ధవిద్యల జోలికి పోకుండా బాన్ చేయాలి. అప్పుడు స్త్రీ, పురుషుల మధ్య సమతుల్యత వస్తుంది" ఆవేశంగా అంది సుధ.

ఏ జ్ఞాపకం బాధను రేపిందో ఆమె మొహమంతా ఎర్రగా కందిపోయింది.

"నా మొహం లాగా ఉంది ఈ ఐడియా. ఇప్పటికే ఎండనపడి ప్రాక్టీస్ చేసి నల్లగా, కాకుల్లాగా అవుతున్నాం. అప్పుడు వందేళ్ళ తర్వాత మొత్తం ఆడవాళ్ళంతా నల్లగా, మగవాళ్ళంతా తెల్లగా అవుతారు. అప్పుడు మళ్ళీ కలర్ డిస్క్రిమినేషన్ మీద యుద్ధం ప్రకటించాల్సి వస్తుంది" పేరెంట్స్ బలవంతం మీద క్లాస్‌కి వస్తున్న నీతూ గొణిగింది.

"ఇవేవీ సమస్యలకి పరిష్కారం కావు. సెల్ఫ్‌డిఫెన్స్ టెక్నిక్స్ ద్వారా మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ఇవాళ సెల్ఫ్‌డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పిస్తాను" కంగుమంది మాస్టర్ గొంతు.

ప్రత్యర్థి వద్ద గన్ ఉంటే ఏమి చేయాలో, కత్తి ఉంటే ఏమి చేయాలో, ఒకేసారి నలుగురు దాడి చేస్తే ఏమి చేయొచ్చో డిమాన్‌స్ట్రేట్ చేసి చూపించసాగాడాయన.

***

జ్ఞాపకాలు... జ్ఞాపకాలు...

మెట్లు ఎక్కుతోంది సంధ్య.

"ఈజ్ ఎవ్రీథింగ్ ఆల్‌రైట్?" ప్రశ్నించాడు కింద అపార్ట్‌మెంట్‌లో ఉండే మిస్టర్ జాన్.

అమెరికాలో మాట ఇది.

"ఎస్, ఎందుకు?" అడిగింది సంధ్య.

"రోజూ మీ ఇంట్లో నుంచి పెద్ద శబ్దాలొస్తున్నాయి. ఏదయినా ప్రాబ్లమ్ ఉంటే యుకెన్ షేర్ విత్ మీ!" ఆత్మీయంగా చెప్పాడాయన.

"థాంక్యూ!" చెప్పింది సంధ్య.

తలుపు తెరుచుకుని లోపలికొచ్చింది.

వాటర్‌జగ్ పగిలి ముక్కలు పడి ఉన్నాయి హాల్‌లో. మళ్ళీ ఏం జరిగిందో! రోజూ ఏదో ఒక గొడవ.

విసుగ్గా అనిపించింది.

"మోహన్! ప్రతి రోజూ ఈ గొడవలతో నా వల్ల కావటం లేదు. నీకేం కావాలో చెప్పు!" ప్రశ్నించింది.

"ఇంట్లో నుంచి వెళ్ళిపో!" సూటిగా వచ్చింది సమాధానం.

"నేనేమీ నీ పని మనిషిని కాదు. పెట్ డాగ్‌ని అంతకంటే కాదు. వెళ్ళిపోమనగానే వెళ్ళి పోవటానికి".

మరుక్షణం అతని చేతిలో ఉన్న గ్లాస్ ఆమె మొహానికి తగిలింది. మొహమంతా రక్తం. పానిక్ అయిందామె.

రివ్వున బయటికి పరుగెత్తింది.

కార్‌లో కూర్చుని సెల్‌ఫోన్‌తో ఫ్రెండ్‌కి కాల్ చేసింది.

"అతని సంగతి మనం తర్వాత చూసుకుందాం. ముందు నువ్వు నా దగ్గరకి వచ్చెయ్. నువ్వా ఊళ్ళో ఉండకు సంధ్యా!" చెప్పింది ఉమ.

ఆరు గంటలు ప్రయాణం చేసి తన వద్దకు వచ్చిన సంధ్యను హగ్ చేసుకుంది ఉమ.

సంధ్య ఇండియా వెళ్ళిపోవటానికి ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. సంధ్య ఇండియా వెళ్ళే రోజు చెప్పింది ఉమ.

"ఇంతటితో అయిపోందనుకోకు. ఇండియాలో ఇంకా రక,రకాల ప్రాబ్లమ్స్ ఫేస్ చేయాల్సి వస్తుంది. అన్నిటికీ సిద్ధంగా ఉండు" హెచ్చరించింది.

ఈ సంఘటన నిన్న మొన్న జరిగినట్లుగా ఉంది...

మొహమంతా కన్నీటితో తడిసిపోయింది సంధ్యకి.

***

రాత్రి సరిగా నిద్ర లేకపోయే సరికి మెలకువ రావటం ఆలస్యమయింది సంధ్యకి.

క్లాస్‌కి లేట్‌గా చేరుకుంది.

గబ, గబా మాస్టర్‌కి బౌ చేసి ఆఖరి వరసలో దూరింది.

"లెటజ్ హావ్ ఎ బ్రేక్! ఇవాళ నేనొక అనౌన్స్‌మెంట్ చేయబోతున్నాను" చెప్పారు మాస్టర్.

అందరి మొహాల్లో కుతూహలం.

మాస్టర్ మొహంలో ఆనందం. సుధని ముందుకు రమ్మని పిలిచారు.

"గాళ్స్! ఏ విద్య అయినా అవసరానికి ఉపయోగించుకున్నప్పుడే దానికి సార్థకత. నిన్న మన సుధ కాలేజీ నుంచి వస్తుండగా ఒకడు అటాక్ చేశాడు. తనని పెళ్ళి చేసుకోమనీ, లేకపోతే ఆసిడ్ మీద పోస్తానన్నాడు. అప్పుడు సుధ స్ప్లిట్ సెకండ్‌లో అతని చేతి మీద పంచ్ చేసి, అతని చేయిని అతని మొహానికేసి కొట్టింది. అతని చేతిలోని యాసిడ్ అతని మొహం మీదే పడింది. ఇప్పుడతను మొహమంతా కాలి హాస్పిటల్లో ఉన్నాడు" చెప్పుకు పోతున్నారు మాస్టర్.

"అనవసరంగా దాడి చేయటం మార్షల్ ఆర్ట్స్ ఉద్దేశ్యం కాదు. కోపాన్ని అదుపులో పెట్టుకోవటానికీ, మనని మనం కంట్రోల్‌లో ఉంచుకోవటానికీ కూడా మార్షల్ ఆర్ట్స్ ఉపకరిస్తాయి. ఎట్ ది సేమ్ టైమ్, సమయానుగుణంగా స్పందించి మనని మనం రక్షించుకునేట్లుగా చేసే శక్తికూడా మార్షల్ ఆర్ట్స్ ఇస్తుంది. రిఫ్లక్స్ అసంకల్పిత ప్రతీకార చర్యలా మీ అన్‌కాన్షియస్ అండ్ సబ్ కాన్షియస్ మైండ్స్‌లో కూడా టెక్నిక్స్ అన్నీ స్టోర్ అయిపోయి ఉండాలి. అప్పుడే మిమ్మల్ని మీరు రక్షించుకోగలుగుతారు".

"అందరూ తమను తాము ప్రొటెక్ట్ చేసుకోగలిగిన రోజున ఆయేషా మీరాలు ఉండరు. శ్రీలక్ష్మి, ప్రత్యూష సంఘటనలు రిపీట్ అవ్వవు. ఎవరో ఏదోచేయాలని వెయిట్ చేయకండి. మిమ్మల్ని మీరే రక్షించుకోండి"

"లెటజ్ బిల్డ్ ఎ సేఫర్ ఇండియా ఫర్ విమెన్!"

సుధ మొహంలో బోల్డు కాన్ఫిడెన్స్ కనబడుతోంది.

"సర్! బటర్ ఫ్లయ్ ఎక్సర్‌సైజు చేస్తుంటే రెండు కాళ్ళూ ఒకదాని కొకటి అతుక్కుపోయాయి. తీయరావటం లేదు" వెనక నుంచి కీచుమంది మీనా గొంతు.

***

ఆ రాత్రి సంధ్యకి ప్రశాంతంగా నిద్ర పట్టింది.

మీనా భద్రకాళి రూపంలో మోహన్‌ని త్రిశూలంతో వెంటాడుతున్నట్లు కల...

★

